# సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యాలను కాపాడుకుందాం

**- సేంద్రియ విధానంలో సాగుచేసిన ఉత్పత్తులకు బ్రాండింగు ఇమేజీ మరింత పెంచి రైతులకు బాసటగా నిలవాలి**
**- ప్యాకింగు, లేబు లింగు, బ్రాండింగు, సర్టిఫికేషన్ పై పూర్తి అవగాహన ఉంటే రైతులకు పుష్కలంగా లాభాలు.**
**- రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఏలూరు జిల్లా సహజ,సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు ప్యాకింగు, బ్రాడింగు, లేబులింగ్, సర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ నూటికినూరుశాతం అవగాహన కల్పించి, జిల్లా రైతు సంపదను మార్కెటింగు పెంచేలా సమష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పిలుపు నిచ్చారు. స్థానిక జిల్లా కలెక్టరేటు లోని గౌతమీ సమావేశపు హాలులో శు క్రవారం ఏలూరు జిల్లాలో సహజ, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు ప్యాకింగు, బ్రాడింగు, లేబులింగు మరియు సర్టిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు. సహజ,సేంద్రియ వ్యవసాయ కొన్ని ఉత్పత్తులను నిశితంగా పరిశీలించి, రుచులను చూసి జిల్లా కలెక్టరు కొన్ని వస్తువులను కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధర లభించేందుకు ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల ద్వారా సాధ్యమని అన్నారు. సేంద్రియ విధానంలో సాగు చేసిన ఉత్పత్తులకు బ్రాండింగు ఇమేజీ మరింత పెంచి రైతులకు బాసటగా నిలిచి, మన ఆరోగ్యాలను కాపాడుకుందామని అన్నారు. ఈ నెల 18వ తేదీ గాని 19వ తేదీగాని ఒక తేదీని ఖరారు చేసి ఏలూరులో రైతు సంపద ఉత్పత్తులు 200 మంది రైతులతో 250 వివిధ రకాలు వస్తువులు ప్రదర్శనతో ఒక మేళా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఏలూరు డిసిఎంఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఏలూరు రైతుసంపద అమ్మకాలకు ఒక షాపు కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్యాకింగు, లేబులింగు, బ్రాండింగు, సర్టిఫికేషన్ పై పూర్తి అవగాహన ఉంటే రైతులకు అమ్మకాలు పెరిగి పుష్కలంగా అధిక లాభాలు వస్తాయని అన్నారు. కథలు చెప్పేకన్నా మంచి ఉత్పత్తులు విజయగాధగా వీడియో తీసి పంపాలని, అందరికీ తెలిసేలా పబ్లిష్ చేసి అమ్మకాలను పెంచుతామని, రైతులు వ్యాపార అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలలో మంచి అవగాహన ఉందని, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకన్నా ఎక్కువ ధర లభిస్తున్నదన్నారు. ఏలూరు జిల్లా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలకు ఆన్లైన్ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే ఏలూరు జిల్లా ప్రజలు ఆన్లైన్ పోర్టలను పరిశీలించి కావలసిన వస్తువులను కొనుగోలు చేసుకోవాలని, నేను కూడా కావలసిన వస్తువులు కొనుగోలు చేసుకుంటున్నానని అన్నారు. జిల్లాలోని రైతులు సేంద్రియ ఉత్పత్తులైన వంటనూనె, కొబ్బరి నూనె, వంట దినుసులు, హోమ్ మేడ్ చాకొలేట్, బెల్లం ఉత్పత్తులు, ఆహార పొడులు, తదితర ఉత్పత్తులకు ఫుడ్ సేఫ్టీ అధారిటీ ద్వారా అనుమతి తీసుకునే విధానంపై రైతులకు అవగాహన కలిగించి, అనుమతులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం నుండి వెళ్ళే రైతులు తమ ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కెటింగు సౌకర్యాలుపై స్పష్టమైన శిక్షణ పొంది పూర్తి అవగాహనతో వెళ్ళేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా వినియోగదారులకు నేరుగా రైతులు తమ ఉత్పత్తులు వినియోగించుకునేలా ఆన్లైన్ మార్కెటింగు ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్, తదితర సమావేశాలకు సహజ మరియు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ద్వారా తయారైన స్నాక్స్ ను కొనుగోలు చేసి ప్రోత్సహిస్తామని అన్నారు. ఏలూరు రైతు సంపద ఉత్పత్తులను దూర ప్రాంతాలకు పంపుటకు కార్గో బస్సులు, పారిల్స్ సర్వీసులు సులభతరం చెయ్యాలని ఆర్టీసీ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపి ఫుడ్ ప్రాసెసింగు జోనల్ మేనేజరు సి.హెచ్.సాయి శ్రీనివాసు, ఐఐపియం సెంటరు ఇంచార్చి డా.డి.నబీరసూల్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హబీభ్ భాషా, ఏపి యంఐపి పిడి డా.యస్. రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్,డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, డిసివో అరిమిల్లి శ్రీనివాసు, ఏపియస్ ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి యస్.కె.షబ్నమ్, మెప్మా పిడి యం.రాజబాబు, ఫుడ్ సహాయక కంట్రోలరు కె.వెంకటరత్నం, మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖా అధికారులు, టెక్నికల్ బృందం సభ్యులు, డ్వాక్రా, మెప్మా, వెలుగు సూపర్వైజర్లు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారులు సంఘం సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు అభివృద్ధికి పుట్టా విశేష కృషి

**- ఏలూరు , కుక్కునూరులలో ఘనంగా ఎంపీ పుట్టిన రోజు వేడుకలు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఏలూరు ఎంపీగా ఎన్నికైన 21 నెలల్లో పుట్టా మహేష్ కుమార్ ఏలూరు లోక్‌సభ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, టిడిపి కుక్కునూరు,వేలేరుపాడు మండలాల అధ్యక్షులు ములిశెట్టినాగేశ్వరరావు,అమరవరపు అశోక్ కొనియాడారు. ఎంపీ పుట్టా మహేష్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఉదయం జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి. పుట్టా తాను చేయని తప్పుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా,త్వరలోనే క్లీన్ చిట్‌తో ప్రజాక్షేత్రంలోకి అడుగు పెడతారని అన్నారు. తనపై వస్తోన్న విమర్శలకు తన పనితీరుతోనే ఆయన సమాధానం చెపుతారని నాయకులు అన్నారు. అనంతరం ఎంపీకి ఫోన్లో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మండల టీడీపీ అధ్యక్షులు స్థానిక దేవాలయాల్లో ఎక్కడికి అక్కడ పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు.రైతుల సమస్యలు, ఆయిల్ ఫామ్ రేటు పెంచే విషయంలో, కోకో రైతుల సమస్యలు, కోకో రేటు పెంచేందుకు కృషి చేయడంతో పాటు టుబాకో రైతుల సమస్యల పరిష్కారం, ఏలూరు - జంగారెడ్డిగూడెం రహదారి పనులు వేగవంతం, వందే భారత్‌కు ఏలూరులో స్టాప్, కొల్లేరు సమస్య పరిష్కారానికి కృషి ఇలా ఎన్నో మంచి పనులు జరిగాయన్నారు. ఆయన త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో ఉపసర్పంచ్



పిచ్చుక రాజు, టౌన్ ప్రెసిడెంట్ హరిబాబు, సీనియర్ నాయకులు సరిహద్దు సత్యనారాయణ, రామారావు, పాదం రాము, ఉదయ్, రమణయ్య, సూర్యం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 10, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : మునిరత్నం
శ్రీకాళహస్తిలోని నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు ధరించి ఉత్సాహభరితంగా పాల్గొనగా, పాఠశాల ప్రాంగణం ఆకర్షణీయంగా అలంకరించబడింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా ప్రదర్శనలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ.జి.యం శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థులను అభినందించి వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఒకప్పుడు "గ్రాడ్యుయేషన్" అనే పదం డిగ్రీ పూర్తిచేసిన వారికి మాత్రమే వర్తించేదని, అయితే ఆధునిక




కాలంలో చిన్న తరగతులకూ గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించడం ఒక కొత్త ధోరణిగా మారిందన్నారు. పి.పి.2 నుండి 1వ తరగతి, అలాగే 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్లే విద్యార్థులకు సైతం పాఠశాలలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తూ సర్టిఫికెట్లు అందజేస్తున్నాయని తెలిపారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, చదువుపై ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ, విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ వారిలో నైపుణ్యాలు పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల విజయాన్ని చూసి ఆనందం వ్యక్తం చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కిరణ్, వైస్ ప్రిన్సిపల్ అఫ్రిన్, నీలిమ, చూడామణి, ఈ ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు

**- రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ డీఐజీ ఎన్ మాధవి.**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
ఏలూరు జిల్లా పరిధిలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు చేపడుతున్నట్లు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ డీఐజీ ఎన్ మాధవి తెలిపారు.
గత ఏడాది టార్గెట్ 68 కోట్లు కాగా, 78 శాతం మాత్రమే టార్గెట్ పూర్తి చెయ్యడం జరిగిందని, అన్ని మార్గాల్లో ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు డీఐజీ మాధవి తెలిపారు.ఈ ఏడాది 79 కోట్లు ఆదాయం పెంచేవిధంగా టార్గెట్ నిర్దేశించామన్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అనధికారికంగా ఔట్ సోర్సింగ్ సిబ్బందితో పని చేయిస్తున్నారని, వారికి జీతాలు ఏ విధంగా చెల్లిస్తున్నారని ప్రశ్నించగా, ఇప్పుడే ఆ విషయం తన దృష్టికి వచ్చిందని, సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని డీఐజీ తెలిపారు.ప్రైవేటు వ్యక్తులతో పని చేయించడం కుదరదని, ఫిర్యాదు వస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.ప్రస్తుతం నిర్వహణలో ఉన్న కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చినవారు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నూతన కార్యాలయ నిర్మాణం చేపడతామని ఆమె తెలిపారు.

# అభివృద్ధి పథంలో దెందులూరు నియోజకవర్గం

**- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు ప్రశంసల వెల్లువ**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
"అభివృద్ధి పథంలో దెందులూరు నియోజకవర్గాన్ని అగ్రశ్రేణిలో నిలబెడుతూ, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తన పనితీరుతో గ్రామాల రూపురేఖలను మారుస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రశంసలు వెల్లువెత్తాయి.దెందులూరు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఎమ్మెల్యే చింతమనేని ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులు సైతం శరవేగంగా



సాగుతున్నాయని నాయకులు తెలిపారు.వాటిలో భాగంగా దెందులూరు మండలం దోసపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల రూ.2కోట్ల రూపాయలతో పలు సీసీ రోడ్లు, అంతర్గత రోడ్లు నిర్మాణం పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు దెందులూరు ఎమ్మెల్యేను శుక్రవారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువాలను కప్పి సత్కరించారు.తమ గ్రామ అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ అండగా నిలిచిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాళహస్తిలో 15న మెగా జాబ్ మేళా

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 10, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 15న శ్రీకాళహస్తిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.
సుమారు 70కి పైగా స్థానిక, మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొని ఒకే వేదికపై ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థులు హాజరుకావచ్చని సూచించారు.జాబ్ మేళా ఏప్రిల్ 15న ఉదయం 9 గంటల నుంచి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుంది. అర్హులైన యువతకు సమాచారం చేరేలా కూటమి నాయకులు, కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పేదల కోసం పోరాటం.. పాదయాత్రలో దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 10,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగింపునకు మద్దతుగా సీపీఐ చేపట్టిన పాదయాత్రకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి సంఘీభావం



తెలిపారు. ఈ పాదయాత్రలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు కీలక ఆధారమని, వలసలను అరికట్టడంలో ముఖ్య పాత్ర పోషించిందన్నారు. ఈ పథకం కొనసాగింపునకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి ఆర్.వి. నాగరాణి ఆహ్వానం**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం, మహాత్మా జ్యోతిబా పూలే 200వ రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం గోదావరి మీటింగ్ హాల్, ఏలూరు నందు జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించబడునని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి తెలిపారు. కావున, ఏలూరు జిల్లా అధికారులు,ప్రజాప్రతినిదులు, బీ.సి కుల నాయకులు పుర ప్రజలు యావన్మంది ఈ కార్యక్రమమునకు విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా ఆహ్వానం పంపుతున్నామని తెలిపారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.